నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, బుధవారం 25 డిసెంబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# ఆస్కార్‌కు 'సన్ ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్స్ టు నో'

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్ 2 ప్రారంభం

- రాష్ట్రంలో నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ (YTPS)కు 2015, జూన్ 8న శంకుస్థాపన చేసింది. వాస్తవానికి ప్లాంట్ నిర్మాణం 2021లోగా పూర్తి కావాల్సి ఉండగా కరోనాతో మూడేళ్లు ఆలస్యమైంది.
- నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద రూ.30 వేల కోట్లతో ఒక్కొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యం గల ఐదు యూనిట్లు(5x800 మెగావాట్లు) విద్యుదుత్పత్తి సామర్థ్యంతో జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అదే ఏడాది సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో YTPS నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది.
- భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్(బీహెచ్ఈఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకంటే రెండేళ్లు అదనం కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది.
- విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి 22 కిలోమీటర్ల పైపులైన్ తో చేపట్టిన పది లక్షల క్యూబిక్ లీటర్ల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి.
- కృష్ణానది నుంచి ఆరు టీఎంసీల నీటిని వినియోగించేందుకు టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రాజెక్టు నుంచి 22 కిలో మీటర్ల పైప్‌లైన్ వేశారు. పది లక్షల క్యూబిక్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మించారు. ఒక్కసారి నింపితే పదిరోజుల పాటు నీటి అవసరాలు తీరతాయి.
- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ 2ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.
- జాన్‌పహాడ్ రైల్వే క్రాసింగ్ నుంచి ప్లాంట్ వరకు రూ.100 కోట్ల వ్యయంతో 8కి.మీ మేర నిర్మించిన రైల్వేలైన్ ద్వారా బొగ్గుని రవాణా చేస్తారు. దీంతో, తెలంగాణకు 1600 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగనుంది.
- ప్రతిరోజు ప్లాంట్‌కు అవసరమయ్యే 50 వేల టన్నుల బొగ్గును రామగుండం నుంచి YTPS కు దిగుమతి చేసుకుంటారు.
- ప్లాంట్ ఏర్పాటుకు అవసరమయ్యే భూమి కోసం 173 కుటుంబాలను పూర్తిగా ఖాళీ



చేయించి మరోచోట ఇళ్లు నిర్మించి ఇచ్చింది అంతేకాకుండా, పరిహారంతో పాటు దశల వారీగా యువతకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుంది.
- సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది.
- రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఒకే స్థలంలో 4 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడం దేశంలో ఇదే తొలిసారి.

## యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే

- డిసెంబర్ 12న యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే ను ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది.
- ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 12, 2017న 72/138 తీర్మానం ద్వారా డిసెంబర్ 12ని అంతర్జాతీయ ఆరోగ్య కవరేజ్ డే (UHC)గా ప్రకటించింది.

**థీమ్ :** Health: It's on the government. ఈ థీమ్ ప్రజలందరికీ ఆరోగ్య సంరక్షణను, పోషకాహారాన్ని ప్రభుత్వాలు అందించడంలో పోషిస్తున్న కీలకపాత్రను నొక్కి చెబుతుంది.

**ఉద్దేశం :** ప్రతిఒక్కరికి ఎక్కడైనా, ఎప్పుడైనా ఆర్థిక ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడంలో ప్రభుత్వాలు చర్యలు చేపట్టేలా చేయడం.

- ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గత 2 దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్ల మంది ప్రజలు ఆర్థికంగా ఒడుదుడుకులను ఎదుర్కొంటుంటే, 1.3 బిలియన్ల మంది ఆరోగ్య సేవలు కోసం వాళ్ల స్థాయికి మించి అప్పులు చేసి పేదరికంలోకి వెళ్లిపోయారు. సరైన సమయానికి చికిత్సను చేయించుకోలేక అనారోగ్యం పాలవుతున్నారు. దీంతో కటిక పేదరికంలోకి జారిపోతున్నారు.
- సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన 1. పేదరిక నిర్మూలన, 2. ఆకలిని నిర్మూలించడం, 3. ఆరోగ్యం వీటిని 2030 నాటికి సాధించాలని, అందుకు చర్యలను, వివిధ కార్యక్రమాలను చేపట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశించింది.

## ఇండియా మారిటైమ్ హెరిటేజ్ కాన్‌క్లేవ్ 2024

- ఇండియా మారిటైమ్ హెరిటేజ్ కాన్ క్లేవ్ (IMHC) 2024, డిసెంబర్ 11, 12 తేదీల్లో న్యూఢిల్లీలో ద్వారకలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది.
- ఈ కార్యక్రమం కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాలు మంత్రిత్వ శాఖచే నిర్వహించబడింది.
- ప్రధానోద్దేశం: ఈ కాన్‌క్లేవ్ భారతదేశం సముద్రరంగ వారసత్వాన్ని పరిరక్షించడం, చరిత్రను, సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలియజేయడం.

**ముఖ్యాంశాలు**

- ఈ కాన్‌క్లేవ్ తీర ప్రాంత ప్రజల జీవన విధానాన్ని, దేశ సముద్ర రంగం అంతర్జాతీయంగా తీసుకొచ్చిన గుర్తింపును తెలియజేస్తుంది.
- లోథాల్, ముజిరిస్ వంటి పురాతన ఓడరేవులను అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశం విదేశాలతో కలిగి ఉన్న వాణిజ్య సంబంధాలను, చరిత్రాత్మక సముద్ర కార్యకలాపాలను అర్థం చేసుకోవడానికి వీలవుతుంది.
- ఇండియా-మిడిల్‌ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ వంటి కార్యక్రమాలతో ప్రపంచ సముద్ర కార్యకలాపాల్లో భారతదేశ పాత్రను తెలియజేయడం.
- 2047 నాటికి ప్రపంచ సముద్రరంగంలో అగ్రగామి హబ్‌గా మారాలనే భారతదేశపు దృక్పథాన్ని సాకారం చేసే దిశగా మార్గాన్ని నిర్దేశించుకోవడానికి ఈ కాన్‌క్లేవ్ ఒక వేదికగా కీలక పాత్రను పోషిస్తుంది.
- భారతదేశం, గ్రీకో-బాక్ట్రియన్ రాజ్యాల మధ్య ప్రాచీన సముద్రయాన సంబంధాల గురించి ఈ కాన్‌క్లేవ్ ద్వారా తెలుసుకోవచ్చు.
- ప్రపంచ వాణిజ్యంలో గుజరాత్ తీరప్రాంత పాత్ర గురించి, భారత నావికాదళం, తీర రక్షక దళాల పరిణామ క్రమాన్ని, అభివృద్ధి గురించి చర్చించారు.
- తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థలను సుస్థిరంగా ఉంచేలా రాష్ట్రప్రభుత్వాలు నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని ఈ కాన్‌క్లేవ్‌లోని ప్యానెల్ సభ్యులు మార్గదర్శకాలను జారీ చేశారు.
- ఇది వివిధ మంత్రిత్వ శాఖలు, భాగస్వాముల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం ద్వారా భారతదేశ సముద్ర వారసత్వాన్ని సంరక్షించడానికి, అవగాహనను పెంపొందించడానికి కృషి చేస్తుంది.




కరెంట్ అఫైర్స్

**భారతదేశంలో సముద్ర రంగం**

- భారతదేశం 7,500 కిలోమీటర్ల మేర తీరరేఖ ప్రాంతాన్ని కలిగి ఉంది. ప్రస్తుతం, దేశంలో 12 ప్రధాన ఓడరేవులు, 200 చిన్న ఓడరేవులు ఉన్నాయి.
- 2023లో ప్రపంచ వృద్ధిలో 16% భారతదేశ సముద్రరంగం నుంచే వచ్చింది.
- భారతదేశ సముద్రరంగం, దేశం మొత్తం వాణిజ్యంలో 95% సముద్ర రంగానిదే.
- ప్రపంచంలో 16వ అతిపెద్ద సముద్ర దేశంగా నిలిచింది.
- భారతదేశం సముద్ర రవాణా మార్గాలు(గ్లోబల్ షిప్పింగ్ లేన్)లో ప్రధాన స్థానాన్ని ఆక్రమించింది. తూర్పు ఆసియా, అమెరికా, యూరప్, ఆఫ్రికా వంటి గమ్యస్థానాల మధ్య ప్రయాణించే చాలా కార్గో షిప్‌లు భారతదేశ జలాల మీదుగా ప్రయాణిస్తాయి.
- 2014-15, 2023-24 మధ్య ప్రధాన ఓడరేవుల వార్షిక కార్గో-హ్యాండ్లింగ్ సామర్థ్యాన్ని 871.52 మిలియన్ టన్నుల నుంచి 1,629.86 మిలియన్ టన్నులకు పెంచుకున్నాయి. ఇది 87.01% వృద్ధిగా ఉంది.
- 2024 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే భారతీయ ఓడరేవులు 819.22 మిలియన్ టన్నుల కార్గోను నిర్వహించాయి, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 4.45% పెరిగింది.

**భారతదేశం చేపట్టిన కార్యక్రమాలు & పథకాలు**

- ఓడరేవులు, హార్బర్ ప్రాజెక్ట్‌ల కోసం ఆటోమేటిక్ రూట్‌లో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (FDI) అనుమతించింది. భారతదేశ సముద్రరంగ అభివృద్ధిలో భాగస్వాములైన ప్రైవేట్ సంస్థలకు 10 సం.లకు టాక్స్ నుంచి మినహాయింపు ఉంది.
- సాగరమాల ప్రాజెక్టు: దేశవ్యాప్తంగా ఉన్న ఓడరేవుల మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు 2015లో కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాలు మంత్రిత్వ శాఖ ప్రారంభించింది.
- మారిటైమ్ ఇండియా విజన్ (MIV): 2030-వచ్చే దశబ్ద కాలంలో భారతదేశం ప్రపంచ సముద్రరంగంలో ఉన్నతస్థాయిలో నిలవాలని కేంద్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
- అంతర్గత జలమార్గాల అభివృద్ధి: ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (IWAI), రద్దీగా ఉండే రోడు, రైలు మార్గాలకు ప్రత్యామ్నాయంగా 26 కొత్త జాతీయ జలమార్గాలను గుర్తించింది.
- గ్రీన్ టగ్ ట్రాన్సిషన్ ప్రోగ్రాం (GTTP): 2040 నాటికి ప్రధాన ఓడరేవుల వద్ద సంప్రదాయ, ఇంధన ఆధారిత హార్బర్ టగ్‌లను దశలవారీగా తొలగించి, వీటి స్థానంలో స్వచ్ఛమైన, స్థిరమైన ఇంధనాలతో నడిచే పర్యావరణ అనుకూల టగ్‌లను ఏర్పాటు చేయాలని మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

## 'జమిలి'కి ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్



- ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకే దేశం, ఒకే ఎన్నిక ముసాయిదా బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫారసులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.
- జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సి ఉంటుందని, ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 356, 324, 83(2), 172(1), 83లో సవరణలు చేయాల్సి ఉంటుందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రభుత్వానికి తెలిపింది.
- 1952లో తొలిసారి జరిగిన సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలు రద్దు చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు జరగలేదు. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది.
- జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది.

## ఆస్కార్‌కి ఇండియన్ షార్ట్ ఫిల్మ్

- ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్టీఐఐ) విద్యార్థి చిదానంద ఎస్ నాయక్ దర్శకత్వం వహించిన 'ఆస్కార్‌కు 'సన్ ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్స్ టు నో' సినిమా 2025 ఆస్కార్ పురస్కారాల 'లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్' విభాగానికి ఎంపికయ్యింది.
- ఈ ఏడాది మొదట్లో జరిగిన కేన్స్ చిత్రోత్సవ విద్యార్థి విభాగంలో తొలిస్థానాన్ని దక్కించుకుంది. భారతీయ జానపద గాథలూ, సంప్రదాయాలను ప్రతిబింబించిన ఈ కన్నడ సినిమా.. కేన్స్ పురస్కారాన్ని గెలుపొందడంతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.
- 'బెంగళూరు అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం' లో 'బెస్ట్ ఇండియన్ కాంపిటీషన్ అవార్డు' దక్కించుకున్న 'సన్ ఫ్లవర్స్...' సినిమా, అనేక ఇతర చిత్రోత్సవాల్లో గుర్తింపు పొందుతూ ప్రపంచ అత్యుత్తమ లఘు చిత్రాలతో పోటీ పడుతుంది.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ,
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



**విద్య, ఉద్యోగ సమాచారం**

### టీఐఎఫ్ఆర్‌లో...

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 26
- **పోస్టులు:** ఇంజినీర్, సైంటిఫిక్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, జేఈ, క్లర్క్, వర్క్ అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 11
- **వెబ్‌సైట్:** http://www.tifr.res.in

### రైల్ వికాస్‌లో...

రైల్ వికాస్ నిగం లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** జనరల్ మేనేజర్, సీనియర్ మేనేజర్, డీజీఎం
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, సీసీ
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జనవరి 9, 10
- **వెబ్‌సైట్:** http://www.rvnl.org

### రత్నగిరి గ్యాస్‌లో...

ఎన్‌టీపీసీ అనుబంధ సంస్థ.. రత్నగిరి గ్యాస్ &పవర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్, హెచ్‌ఆర్, ఫైనాన్స్, సేఫ్టీ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జనవరి 6
- **వెబ్‌సైట్:** www.rgppl.com

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- తెలంగాణ చరిత్ర, ఫిజిక్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఆసియా పసిఫిక్ ఎకనామిక్ సమ్మిట్ 2024 ఎక్కడ జరిగింది?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

1. ఏ దేశం తన అత్యున్నత పౌర పురస్కారం అవార్డ్ ఆఫ్ హానర్‌ను ప్రధాని మోదీకి ప్రదానం చేయనుంది?
   1) డొమినికా 2) జపాన్
   3) ఇజ్రాయెల్ 4) ఒమన్
2. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఏ దేశంలోని మహమ్మద్ బిన్ రషీద్ లైబ్రరీలో తన పుస్తకాన్ని 'వై భారత్ మేటర్స్'ను ఆవిష్కరించారు?
   1) దోహ 2) దుబాయ్
   3) షార్జా 4) అజ్మన్
3. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ దేశీయ డెట్ క్యాపిటల్ మార్కెట్లలో 7.14 శాతం కూపన్ రేటుతో 10 బాండ్ల ద్వారా రూ.3,830 కోట్లను సమీకరించింది. దీని ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
   1) ముంబయి 2) న్యూఢిల్లీ
   3) హైదరాబాద్ 4) చెన్నై
4. మహిళా ఆంత్రపెన్యూర్‌షిప్ ప్లాట్‌ఫాం తన అవార్డుకు ప్రతిఫలమివ్వడానికి, బ్యూటీ, వెల్‌నెస్ సెక్టార్‌లో తమ వ్యాపారాలను పెంచుకోవడానికి మహిళలకు ఎంఎస్ఎం ఈలకు మద్దతు ఇవ్వడానికి అర్బన్ కంపెనీతో పైలట్ ప్రోగ్రామ్‌ను ఏ శాఖ ప్రారంభించింది?
   1) మినిస్ట్రీ ఆఫ్ హెల్త్
   2) మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్
   3) 1, 2
   4) నీతి ఆయోగ్
5. డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఏ యాప్‌ను ప్రారంభించారు?
   1) Know your medicine
   2) Know your doctor
   3) Know your hospital
   4) Know your patient
6. మూడీస్ రేటింగ్స్ ఆర్థిక సంవత్సరం 2024 కోసం దేశ ఆర్థిక వృద్ధి అంచనాను ఎంత శాతానికి పెంచింది?
   1) 7.1 శాతం 2) 7.2 శాతం
   3) 7.3 శాతం 4) 7.4 శాతం
7. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో హర్యానా ఆటగాడు అన్షుల్ కాంబోజ్ ఏ జట్టుపై ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు పడగొట్టాడు?
   1) కేరళ 2) సౌరాష్ట్ర
   3) బెంగాల్ 4) ముంబయి
8. 'కమ్ అండ్ ఇన్‌స్టాల్ సోలార్ పవర్ ప్రాజెక్ట్స్' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
   1) ఉత్తరప్రదేశ్
   2) హిమాచల్‌ప్రదేశ్
   3) ఉత్తరాఖండ్
   4) పంజాబ్
9. ప్రపంచంలో మొదటి ఏఐ ఆధారిత 5జీ టెలికాం నెట్‌వర్క్‌ను ప్రారంభించేందుకు ఏ రెండు సంస్థలు సహకరించాయి?
   1) Qualcomm and Vodafone
   2) Microsoft and Bharathi airtel
   3) Cisco and Tate communications
   4) Nvidia and Soft bank corporation
10. తమ ఇంటిగ్రేటెడ్ యాంటెన్నా సిస్టమ్ యునికార్న్‌ను భారత నౌకాదళ నౌకలకు అందించడానికి ఏ దేశం అంగీకరించింది?
    1) జపాన్ 2) సింగపూర్
    3) రష్యా 4) ఫ్రాన్స్
11. ఆసియా పసిఫిక్ ఎకనామిక్ సమ్మిట్ 2024 ఎక్కడ జరిగింది?
    1) బీజింగ్ 2) లిమా
    3) టోక్యో 4) హనోయ్
12. దేశంలోని మొదటి డైరెక్టు టు డివైస్ శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్‌ను ప్రారంభించిన టెలికాం ఆపరేటర్ ఏది?
    1) బీఎస్ఎన్ఎల్ 2) జియో
    3) ఎయిర్‌టెల్ 4) వొడాఫోన్
13. ఏ మంత్రిత్వ శాఖ ఏఐ-ఏఐ ఎనేబుల్డ్ ఇ-తరంగ్ సిస్టమ్‌ను ప్రారంభించింది?
    1) మినిస్ట్రీ ఆఫ్ సైన్స్
    2) మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్
    3) మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్
    4) మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ డెవలప్‌మెంట్
14. మొదటి మిస్ వరల్డ్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన 21 ఏళ్ల విక్టోరియా క్జెర్ ఏ దేశానికి చెందింది?
    1) ఫిన్లాండ్ 2) నెదర్లాండ్స్
    3) డెన్మార్క్ 4) ఐస్‌లాండ్స్
15. అజర్ బైజాన్‌లోని బాకులో కాప్ 29 సమావేశంలో భాగంగా గ్లోబల్ ఎనర్జీ ఎఫిషియన్సీ అలయన్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన దేశం?
    1) యూఏఈ 2) అమెరికా
    3) ఫ్రాన్స్ 4) రష్యా




16. గ్లోబల్ స్పోర్ట్స్ సంస్థ దుబాయ్ స్పోర్ట్స్ కౌన్సిల్ తన స్పోర్ట్స్ అంబాసిడర్లుగా ఎవరిని నియమించింది?
    1) సానియామీర్జా
    2) హర్భజన్ సింగ్
    3) సచిన్ 4) 1, 2
17. భారత్ తన మొదటి దీర్ఘశ్రేణి హైపర్ సోనిక్ క్షిపణి ఫ్లైట్ ట్రయల్‌ను ఎక్కడ నిర్వహించింది?
    1) కొచ్చి 2) పోఖ్రాన్
    3) ఏపీజే అబ్దుల్ కలాం ఐల్యాండ్
    4) శ్రీహరికోట
18. భారత్ భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహం జీశాట్-20 ఏ అంతరిక్ష సంస్థ సహకారంతో నవంబర్ 19న ప్రయోగించారు?
    1) నాసా 2) జక్సా
    3) ఇస్రో 4) స్పేస్-EXP
19. సూపర్ టైఫూన్ మాన్-యి ఇటీవల ఏ దేశంలో బీభత్సం సృష్టించింది?
    1) మలేషియా 2) ఫిలిప్పీన్స్
    3) ఇండోనేషియా 4) సింగపూర్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2. 2 | 3. 2 | 4. 4 |
| 5.1 | 6. 2 | 7. 1 | 8. 2 |
| 9.4 | 10.1 | 11.2 | 12.1 |
| 13.2 | 14.3 | 15.1 | 16.4 |
| 17.3 | 18.4 | 19.2 | |

1. ప్రపంచ బాలల దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?
   1) నవంబర్ 19 2) నవంబర్ 18
   3) నవంబర్ 20 4) నవంబర్ 21
2. సాగర్ మంథన్ ది గ్రేట్ ఓషన్ డైలాగ్ మొదటి ఎడిషన్ నవంబర్ 18, 19 తేదీల్లో ఎక్కడ నిర్వహించారు?
   1) న్యూఢిల్లీ 2) ముంబయి
   3) అహ్మదాబాద్ 4) చెన్నై
3. 31వ ఏపీఈసీ సమ్మిట్ ఎకనామిక్ లీడర్స్ మీటింగ్‌ను ఏ దేశం నిర్వహించింది?
   1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
   3) ఇండియా 4) పెరూ
4. ఇటీవల గ్లోబల్ సాయిల్ కాన్ఫరెన్స్ 2024 ఏ నగరంలో ప్రారంభించారు?
   1) పుణె 2) లక్నో
   3) బెంగళూరు 4) ఢిల్లీ
5. గ్రీవెన్స్ రిడ్రెసల్ అసెస్‌మెంట్, ఇండెక్స్ 2023ను ఏ కేంద్ర మంత్రి ప్రారంభించారు?
   1) డా.జితేంద్ర సింగ్
   2) దేవేంద్ర సింగ్ 3) జేపీ నడ్డా
   4) అర్జున్‌రామ్ మేఘువాల్
6. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ద్వారా వాట్సాప్ గోప్యతా విధానంపై మెటాకు ఎన్ని కోట్ల రూపాయల జరిమానా విధించారు?
   1) రూ.213.14 కోట్లు
   2) రూ.302.02 కోట్లు
   3) రూ.400 కోట్లు
   4) రూ.500 కోట్లు
7. బ్రెజిల్‌లో 19వ ఎడిషన్ జీ20 సదస్సు ఇటీవల ముగిసింది. జీ20 సమ్మిట్ 20వ ఎడిషన్ ఎక్కడ జరగనుంది?
   1) ఇండియా 2) యూఎస్ఏ
   3) దక్షిణాఫ్రికా 4) శ్రీలంక
8. ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?
   1) నవంబర్ 15 2) నవంబర్ 16
   3) నవంబర్ 18 4) నవంబర్ 19
9. కాప్ 29 వద్ద గ్లోబల్ ఎనర్జీ ఎఫిషియన్సీ అలయన్స్ ఏ దేశం ప్రారంభించింది?
   1) ఇండియా 2) ఫ్రాన్స్
   3) యూఎస్ 4) యూఏఈ
10. డెడ్ సీఏ ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) సిరియా, లెబనాన్
    2) ఈజిప్ట్, సౌదీఅరేబియా
    3) ఇజ్రాయెల్, జోర్డాన్
    4) టర్కీ, సైప్రస్
11. 2024లో లక్సెంబర్గ్‌లోని స్ట్రాసెన్‌లో జరిగిన జీటీ ఓపెన్‌లో భారత వెటరన్ జ్యోతి సురేఖ వెన్నం, అభిషేక్ వర్మ తమ ఈవెంట్లలో బంగారు, రజత పతకాలను కైవసం చేసుకున్నారు. వారు ఏ క్రీడకు చెందినవారు?
    1) స్విమ్మింగ్ 2) ఆర్చరీ
    3) బ్యాడ్మింటన్ 4) టెన్నిస్
12. కొత్త జాతి మొసలి న్యూట్, కావో బ్యాంగ్ క్రోకడైల్ న్యూట్ ఏ దేశంలో కనుగొన్నారు?
    1) వియత్నాం 2) చైనా
    3) థాయ్‌లాండ్ 4) జపాన్
13. ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు వంద శాతం పన్ను మినహాయింపును ఏ రాష్ట్రం ప్రకటించింది?
    1) తెలంగాణ 2) ఏపీ
    3) తమిళనాడు 4) మహారాష్ట్ర
14. ఏ కంపెనీకి గ్రీన్ వరల్డ్ అంబాసిడర్‌తో పాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగంలో గౌరవనీయమైన గ్రీన్ వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ అవార్డు లభించింది?
    1) కోల్ ఇండియా లిమిటెడ్
    2) లాయడ్స్ మెటల్స్
    3) ఎన్ఎండీసీ
    4) వేదాంత లిమిటెడ్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 4 | 3. 4 | 4. 4 |
| 5. 1 | 6. 1 | 7. 3 | 8. 4 |
| 9. 4 | 10. 3 | 11. 2 | 12. 1 |
| 13. 1 | 14. 1 | | |

1. భారత సైన్యం నిర్వహించిన సంయుక్త విమోచన 2024 ఏ రకమైన వ్యాయామం?
   1) Humanitarian assistance and Disaster relief Exercise
   2) Counter-Terrorism Exercise
   3) Joint-Military Exercise
   4) Maritime Exercise
2. బినార్ స్పేస్ ప్రోగ్రామ్ ఏ దేశానికి సంబంధించింది?
   1) చైనా 2) రష్యా
   3) ఆస్ట్రేలియా 4) ఇండియా
3. సత్యమంగళం టైగర్ రిజర్వ్‌లోని 10 గిరిజన కుగ్రామాల్లో అటవీ శాఖ పాఠశాల విద్యార్థులకు సాయంత్రం కోచింగ్ తరగతులను ప్రారంభించింది. సత్యమంగళం టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) ఏపీ
   3) ఒడిశా 4) కర్ణాటక
4. గోవాలో '55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' ఎప్పటివరకు కొనసాగింది?
   1) నవంబర్ 20-28
   2) నవంబర్ 18-27
   3) నవంబర్ 1 నుంచి డిసెంబర్ 7
   4) డిసెంబర్ 11-15
5. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సహకారంతో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ అభివృద్ధి చేసిన ఏ పోర్టల్‌ను జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ప్రారంభించారు?
   1) Jal-suraksha portal
   2) Bhu-neer portal
   3) Groundwater governance portal
   4) Aauvagov online system
6. ఇండియా కారికామ్ సమ్మిట్ 2024 2వ ఎడిషన్ ఏ దేశంలో జరిగింది?
   1) గయానా 2) నైజీరియా
   3) బ్రెజిల్ 4) పోలాండ్
7. ఎస్బీఐ హార్నిమాన్ సర్కిల్ బ్రాంచ్ శతాబ్ది సందర్భంగా ప్రత్యేకంగా ముద్రించిన ఏ స్మారక నాణాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించారు?
   1) రూ.200 2) రూ.150
   3) రూ.100 4) రూ.125
8. ది బ్యాంకింగ్, ఫైనాన్స్ పోస్ట్ మ్యాగజైన్‌తో కలిసి ఐటీసీ మరాఠా, ముంబయిలో 18వ ఎన్‌బీఎఫ్‌సీ 100 టెక్ సమ్మిట్‌ను ఏ సంస్థ నిర్వహిస్తుంది?
   1) రిజర్వ్ బ్యాంకు
   2) ఎలక్ట్స్ టెక్నో మీడియా
   3) నేషనల్ పేమెంట్స్ ఆఫ్ ఇండియా
   4) ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్
9. మోర్గాన్ స్టాన్లీ ఆర్థిక సంవత్సరం 25 కోసం దేశ వృద్ధి అంచనాను 7 శాతం నుంచి ఎంతవరకు తగ్గించింది?
   1) 6 శాతం 2) 6.7 శాతం
   3) 5.5 శాతం 4) 5 శాతం
10. రఫెల్ నాదల్ ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను ఏ దేశానికి చెందినవాడు?
    1) స్పెయిన్ 2) పోలాండ్
    3) బ్రూనై 4) జర్మనీ
11. నేషనల్ క్వాంటం మిషన్ కింద ఎన్ని మార్గదర్శక స్టార్టప్‌లు ఎంపికయ్యాయి?
    1) 6 2) 7
    3) 8 4) 9
12. అంతర్జాతీయ గీత మహోత్సవ్ 2024 ఎక్కడ జరిగింది?
    1) కురుక్షేత్ర 2) కాశీ
    3) కేదార్‌నాథ్ 4) రామేశ్వరం
13. 2024-29 కుటీర, గ్రామీణ పరిశ్రమల విధానాన్ని ఏ రాష్ట్రం ప్రారంభించింది?
    1) రాజస్థాన్ 2) ఉత్తరప్రదేశ్
    3) గుజరాత్ 4) హర్యానా
14. గత మూడేళ్లలో అత్యధిక సైబర్ క్రైమ్ కేసులు నమోదైన రాష్ట్రం?
    1) మహారాష్ట్ర 2) తమిళనాడు
    3) కర్ణాటక 4) తెలంగాణ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 1 | 4. 1 |
| 5. 2 | 6. 1 | 7. 3 | 8. 2 |
| 9. 2 | 10.1 | 11. 3 | 12. 1 |
| 13. 3 | 14. 4 | | |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639

